


ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

• నిర్మల్ • కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం జనవరి 14 , 2024 7 పేజీలు

## కమిషనర్ చొరవతో బస్తి వాసులకు తప్పిన కలుషిత నీటి కష్టాలు

**మందమర్రి టౌన్, జనవరి 13, సూర్య మేజర్ న్యూస్.**

కలుషిత నీటిని తాగి విష జ్వరాల బారిన పడకుండా కలుషిత నీటి సరఫరాతో ఇబ్బంది పడుతున్న గాంధీనగర్ వాసుల ఇక్కట్లను తప్పించారు మందమర్రి మున్సిపల్ కమిషనర్ గాదె రాజు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డ్ గాంధీ నగర్ లో సుమారు 350



కుటుంబాలు ఉండగా మిషన్ భగీరథ ద్వారా బస్తి వాసులకు తాగునీరు అందుతుంది. గత నెల రోజులుగా మంచినీటి పైప్ ద్వార వచ్చే నీరు పూర్తిగా కలుషితమైన నీరు ఎక్కడి నుండి వస్తుందో తెలియక బస్తి వాసులు అయోమయానికి గురయ్యారు. బస్తి వాసుల తాగునీటి సమస్యపై కాంగ్రెస్ యువ నాయకులు ఎండి. జావిధ్ ఖాన్ నేతృత్వంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ గాదె రాజుకు ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించిన కమిషనర్ తన సిబ్బందినీ పంపించి పైప్ లైన్ పగిలిందనే అనుమానంతో మూడు చోట్ల తవ్వకాలు చేపట్టగా ఎట్టకేలకు పైప్ పగిలిన ఆనవాలు దొరకడంతో మున్సిపల్ సిబ్బంది మరమ్మత్తులు చేపట్టి బస్తి వాసుల తాగునీటి సమస్యను పరిష్కరించారని జావిధ్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా సమస్య పై వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసి స్వచ్ఛమైన నీరు అందించిన కమీషనర్ గాదె రాజుకు బస్తి వాసులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తాగునీటి సమస్యను అధికారీ దృష్టికి తీసుకువెళ్లి కలుషిత నీటి పరిష్కారానికి కృషి చేసిన జావిధ్ ఖాన్ ను బస్తి వాసులు అభినందించారు.

# జిల్లాల కుదింపు పై కాంగ్రెస్ సర్కార్ దృష్టి

- ఎన్నిజిల్లాలు ఎగిరిపోతాయో.?
- కొడుకు కోసం ఒకటి..
- బిడ్డ కోసం ఇంకోటి..
- లక్కీ నంబర్ కోసం మరోటి..
- తెలంగాణను పదేళ్లు పాటించిన బీఆర్ఎస్



**ఆదిలాబాద్ , జనవరి 13 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణలో మళ్లీ జిల్లాల పునఃవ్యవస్థీకరణ అంశం తెరపైకి వచ్చింది. గత బీఆర్ఎస్ సర్కార్ రాజకీయ అవసరాల కోసం పది జిల్లాలో ఏర్పడిన తెలంగాణలో పాత జిల్లాలను చలువలు పలువలుగా చీల్చేసింది. పదికి అదనంగా 23 జిల్లాలు మొత్తం 33 జిల్లాలుగా మార్చేసింది. ఇక రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు కూడా అస్తవ్యస్తంగా జరిగింది. పదేళ్ల తర్వాత తెలంగాణలో తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై సమీక్ష చేయాలని భావిస్తోంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిషన్ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. కొత్త జిల్లాలు,రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటులో జరిగిన లోపాలను సవరించి శాస్త్రీయంగా, పాలనా యోగ్యంగా జిల్లాలను విభజించాలని భావిస్తోంది.

## ఎస్పీతో కంది శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వక భేటి -బాధ్యతలు స్వీకరించినందుకు అభినందనలు

**ఆదిలాబాద్‌బ్యూరో,జనవరి 13 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలంను ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. పూలబొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎస్పీగా చార్జి తీసుకున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జిల్లాలో రాజకీయ పరిస్థితులు, ఇతర అంశాలపై ఆయనతో కొంతసేపు చర్చించారు. ఎస్పీని కలిసినవారిలో కంది శ్రీనివాసరెడ్డి వెంట డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మెన్ ముడుపు దామోదర్‌రెడ్డి, జైనథ్ మండల నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి, బేల మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, యూత్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఎం.ఏ షకీల్, కాప్రీ సర్పంచ్ యెల్టీ ప్రమీల వెంకట్ రెడ్డి, రాంపూర్ మాజీ సర్పంచ్ భోజారెడ్డి, ఏనుగు అశోక్ రెడ్డి, అల్లూరి అశోక్ రెడ్డి, శంకర్ భోక్రె, అస్బాత్ ఖాన్, ఎం.ఏ అఖీమ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## కంది పంటకు నిప్పంటించిన గుర్తుతెలియని దుండగులు

**ముధోల్, జనవరి13,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలంలోని తరోడా తాండ గ్రామానికి చెందిన ఆడే రాజేష్ అనే కౌలు రైతు తన కంది (తోగరి) పంటను పొలంలో కుప్పగా చేసి ఉంచారు. దాదాపు రెండెకరాల్లో పండించిన పంటను గుర్తు తెలియని దుండగులు రాత్రి నిప్పంటించారు. దీంతో రూ.2 లక్షల వరకు నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సంవత్సరమంతా చేనుకు వెళ్లి కష్టపడిన పంట నష్టపోవడంతో ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు, ప్రజాప్రతినిధులు న్యాయం చేయాలని కోరుతున్నారు.





## క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుంది..మాజి ఎమ్మెల్యే ఓదెలు

**మందమర్రి, జనవరి 13, సూర్య మేజర్ న్యూస్.**

స్నేహభావం పెంపొందెందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని, అంతే కాకుండా క్రీడలతో శారీరం దృఢత్వం కలుగుతుందని క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు అన్నారు. శనివారం మండలంలోని సారంగపల్లి గ్రామ పంచాయతీలో దివంగత పెద్దపల్లి మాజీ ఎంపీ కాక వెంకటస్వామి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు క్రీడలలో రాణించి భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని కోరారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులు ఓదెలు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పైడిమల్ల నర్సింగ్, మంద తిరుమల్ రెడ్డి, రాయబారపు కిరణ్, ఎర్ర రాజు, దాసరి రాములు, మాజి సర్పంచ్ కమలా మనోహర్, టోర్నమెంట్ నిర్వాహకులతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు, మండలం లోని గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.





# మున్సిపల్ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర రావు





మంచిర్యాల టౌన్, జనవరి 13, సూర్య మేజర్ న్యూస్: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల మున్సిపాలిటీలో మున్సిపల్ కార్మికులకు సంక్రాంతి పండగ సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు. ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా ఉంచడానికి తమ వంతు కృషి చేస్తున్నారని వారి సేవలకు అనుగుణంగా ప్రభుత్వం నుండి తగిన గుర్తింపు లభించే విధంగా కృషి చేస్తానని, కార్మికులు తమ విధులను ఎలాంటి అశ్రద్ధ లేకుండా బాధ్యతగా తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు, కార్మికులకు ప్రభుత్వం అందించే అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకాలను అందించే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, అధిక సంఖ్యలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# మళ్లీ జిల్లాల పునఃవ్యవస్థీకరణ

- జిల్లాల కుదింపు పై కాంగ్రెస్ సర్కార్ దృష్టి
- ఎన్ని జిల్లాలు ఎగిరిపోతాయో..?
- కొడుకు కోసం ఒకటి..
- బిడ్డ కోసం ఇంకోటి
- లక్కీ నంబర్ కోసం మరోటి
- తెలంగాణను పదేళ్లు పాటించిన బీఆర్ఎస్




మొదటి పేజీ తరువాయి...

సర్కార్ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేపట్టింది. పాత 10 జిల్లాలను ఇష్టానుసారంగా అశాస్త్రీయంగా విభజించింది. కొడుకు కోసం ఒక జిల్లా బిడ్డ కోసం మరో జిల్లా తన లక్కీ నంబర్ కలిసి వచ్చేలా ఇంకో జిల్లా రాజకీయ అవసరాల కోసం కొన్ని ప్రతిపక్షాలను బలహీన పర్చేందుకు కొన్ని జిల్లాలు ఏర్పాటు చేశారు. వాస్తవానికి తెలంగాణలో అప్పటి వరకు 10 నుంచి 15 జిల్లాల డిమాండ్ మాత్రమే ఉంది. కానీ, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఏళ్లుగా డిమాండ్ ఉన్న జిల్లాలతోపాటు తన రాజకీయ అవసరాలు, ఇతర కారణాలతో మరో ఎనిమిది జిల్లాలు ఏర్పాటు చేశారు.

రెవెన్యూ డివిజన్లు, మండలాలు కూడా..

ఇక జిల్లాలతోపాటు రెవెన్యూ డివిజన్లు, మండలాలను కూడా అశాస్త్రీయంగా విభజించారు. డిమండ్ లేకపోయినా కేవలం రాజకీయ అవసరాల కోసమే మండలాలను ఏర్పాటు చేశారు. తెలంగాణలో మొదట 37 రెవెన్యూ డివిజన్లు ఉండగా వాటిని 74కు పెంచారు. మండలాలు 464 ఉండగా, వాటిని 607కు పెంచేశారు. నాలుగైదు గ్రామాలను కలిపి కూడా ఒక మండలం ఏర్పాటు చేసేశారు. ఇక జిల్లాల విషయానికి వచ్చేసరికి ఒకటిన్నర. రెండు నియోజకవర్గాలను కలిపి జిల్లాలు ఏర్పాటు చేశారు.

## అస్తవ్యస్తంగా ఇంచార్జి మంత్రుల వ్యవస్థ...

తెలంగాణలో ఇన్చార్జి మంత్రుల వ్యవస్థను కూడా కేసీఆర్ సర్కార్ నిర్వీర్యం చేసింది. ఇద్దరు ఎమ్మెల్యేలకు ఒక జిల్లా అన్నట్లుగా జిల్లాలను విభజించిన కేసీఆర్. జిల్లాపరిషత్ మీటింగులు జరిగినా, జిల్లా సమీక్ష సమావేశాలు జరిగినా వాటికి ప్రాధాన్యం లేకుండా చేశారు. అసెంబ్లీ నియోజకవర్గాలు కూడా రెండు మూడు జిల్లాల్లో కలిపి ఉండడంతో ఎమ్మెల్యే కూడా రెండు మూడు జిల్లాల్లో జరిగే సమావేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇక మండలాలు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసినా వాటికి సరిపడా భవనాలు లేవు, పాత భవనాల్లో, అద్దె భవనాలతో నెట్టుకొస్తున్నారు. సిబ్బంది అంతంతే. వీటిపై దృష్టిపెట్టిన కాంగ్రెస్ సర్కార్ శాస్త్రీయంగా జిల్లాలను పునర్వ్యవస్థీకరించేందుకు సిద్ధమవుతోంది.

జిల్లాలు ఎన్నవుతాయి.?

పది జిల్లాల తెలంగాణను సీఎం కేసీఆర్ లక్కీ నంబర్ 6 వచ్చేలా 33 జిల్లాలుగా మార్చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్ శాస్త్రీయంగా పాలన సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చేసే పునర్ వ్యవస్థీకరణలో ఎన్ని జిల్లాలు ఎగిరిపోతాయో మొత్తంగా ఎన్ని జిల్లాలు ఉంటాయి అన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఏపీలో మాదిరిగా పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా మార్చుతారా లేక మరేదైనా విధానాన్ని ప్రామాణికంగా తీసుకుని జిల్లాలను పునర్ వ్యవస్థీకరిస్తారణ అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ అయింది.

## డ్వాక్రా గ్రూప్ మహిళ భవనం నిర్మాణానికై స్థలం పరిశీలించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

మంచిర్యాల టౌన్, జనవరి 13, సూర్య మేజర్ న్యూస్: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో డ్వాక్రా గ్రూప్ మహిళ భవనం నిర్మాణం కొరకు మరియు వాకర్స్



అసోసియేషన్ వారికోసం స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర రావు పోచమ్మ కట్ట పైన స్థలాన్ని పర్యవేక్షించారు. సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ పోచమ్మ చెరువు కట్టపై రాబోయే రోజుల్లో మహిళలకు డ్వాక్రా భవనం నిర్మించడానికి అతి త్వరలో సన్నాహాలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల తోపాటు చదులో కూడా రాణించాలి.ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### -జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలు ప్రారంభం

నేరడిగొండ, జనవరి 13 సూర్య మేజర్ న్యూస్

విద్యార్థులు క్రీడల తోపాటు, చదువులో కూడా రాణించాలని,జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆదిలాబాద్ జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలలో ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర స్థాయికి ఎంపికైనా విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడలతోనే మానసిక ఒత్తిడి మాయం అవుతుందన్నారు.భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి, పాఠశాల పెరుతోపాటు అమ్మనాన్నల పేర్లు నిలబెట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ రాథోడ్ సజన్,సర్పంచ్ పెంట వెంకటరమణ, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి,పిఏసీఎస్ మాజీ చైర్మన్ నానక్ సింగ్ విడిసి అధ్యక్షులు రవీందర్ రెడ్డి,సద్దాం,సురేందర్ కేజీబీవీ ఎస్ ఓ రజిత, జాయింట్ సెక్రటరీ కొలపాక నాగరాజ్, రాధేశ్యాం ,పి ఇ టి స్నేహ, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ వెళ్లేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా వాడాలి

తలమడుగు, జనవరి 13 సూర్య మేజర్ న్యూస్

హెల్మెట్ లేకుండా ప్రయాణించే వాహనదారులకు తలమడుగు మండలంలోని అంతరాష్ట్ర రహదారి పై ఏఎస్ఐ సురేందర్ అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుంటే ప్రాణాలు పోయే ప్రమాదముందని అలాంటప్పుడు కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉన్నందున ప్రతి వహందరుడు ప్రతి రోజూ బైక్ పై వెళ్లేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించి వాహన పత్రాలు,డ్రైవింగ్ లైసెన్సు తప్పని సరిగా వెంట ఉంచుకోవాలని కోరడం జరిగింది. అలాగే పోలీస్ లు అంటే ప్రజల ప్రాణాలు కాపాడే విషయంలోనే ఫైన్లు వేస్తారు తప్ప మాకేమీ శత్రువులు కాదని కాబట్టి భద్రత నియమాలు పాటిస్తూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని వాహనదారులను కోరడం జరిగింది. ఏఎస్ఐతో పాటు కానిస్టేబుల్ లు ఉన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ



**నేరడిగొండ, జనవరి 13 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రానికి చెందిన ఏలేటి అశ్విన్ రెడ్డి,నానమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్,శనివారం బాధిత కుటుంబాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను, పరామర్శించారు.మృతి పట్ల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని,ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎంపిపి రాథోడ్ సజన్,ఎంపిటిసి పండరి,నాయకులు తదితరులు ఉన్నారు.

## పలు కుటుంబాలు పరామర్శించిన జడ్పిటిసి



**తలమడుగు, జనవరి 13 సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల మరణించిన వాళ్ళ కుటుంబ సభ్యుల పరమర్శించిన తలమడుగు మండల జడ్పిటిసి కోక గణేష్. శనివారం తలమడుగు మండలంలో భరంపూర్ గ్రామానికి చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ మేకల మధుకర్ సోదరుడు మరణించడంతో పెండల్ వాడ గ్రామానికి చెందిన సుగ్యం విట్టల్ అల్లుడు మరణించడంతో,అర్లి గ్రామానికి చెందిన కంది నర్సరెడ్డి మరణించడంతో వారి అంత్యక్రియల్లో పాల్గొని, రుయ్యడి గ్రామానికి చెందిన నిమ్మల సుదర్శన్ రెడ్డికి ప్రమాదం జరగడంతో బరంపూర్ గ్రామానికి చెందిన బొల్లరపు వామన్ కూతురు అనారోగ్యంతో బాధపడడంతో హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం రూ.5000/- ఆర్థిక సహాయం చేసి, వారి కుటుంబాలని పరమర్శించిన జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, మాజీ జడ్పిటిసి బాబన్న, డీఎస్సీ నాయకులు మేకల మల్లన్న, ఎంపీటీసీలు వెంకన్న, రమేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్, వెంకటేష్, గాజుల సాంబశివ్,నల్ల దేవన్నా, రాకేష్, గంగన్న తదితరులున్నారు.

## బాబా చూపిన సన్మార్గంలో నడవాలి

**బోథ్ జనవరి 13 సూర్య మేజర్ న్యూస్**

సద్గురు శ్రీశ్రీశ్రీ పరమహంస పూలాజీ బాబా చూపిన సన్మార్గంలో నడవాలని,బాబా కుమారుడు శ్రీ కేశవ్ ఇంగ్లే దాదా భగవంత్ రావ్ అన్నారు.శనివారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ధ్యాన కేంద్రాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజలు బాబా చూపిన సన్మార్గంలో నడవాలని చేడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని,ధ్యానం వల్లనే మానవుడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలడని అన్నారు.వారు కార్యక్రమంనకు హాజరైనా భక్తులను ఉద్దేశించి మాట్లాడారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంద్రం సుగుణ, మాట్ అధ్యక్షులు అర్క లక్ష్మన్, ఆడేం పోల్లన్న, న్యాయవాది పంద్రం శంకర్ పటేల్,తొడషం నిలకాంత్ రావ్, సర్పంచ్ సంగం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,ఎంపిటిసి జూగాది రావ్, కొడప విజయ్ లింగు,జ్ఞానోబా పోశెట్టి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడు కృషి చేస్తుంది

## - ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె వీరభద్రయ్య

**శ్రీరాంపూర్, జనవరి 13, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గని మొదటి షిఫ్ట్‌లో ఎస్ఎల్సి ప్రమోషన్స్ పొందిన కార్మికులకు గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో లెటర్స్ అందజేసిన ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె వీరభద్రయ్య, శనివారం కార్మికులను ఉద్దేశిస్తూ కె వీరభద్రయ్య మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం ఏఐటీయూసీ ఎల్లప్పుడు కృషి చేస్తుంది అని సింగరేణిలో అధిక మెజార్టీతో ఏ ఐ టీ యు సి ని గెలిపించినందుకు కార్మికులకు రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్, మరియు హక్కులు



సాధించడానికి ఏఐటీయూసీ ఎప్పుడు కూడా ముందుండి మేనేజ్మెంట్ తో పోరాటం చేస్తుందని, కార్మికులకు ఏ ఇబ్బంది వచ్చినా ఏఐటీయూసీ అండగా ఉంటుందని,ఈరోజు సింగరేణిలో పనిచేస్తూ ఏడు సంవత్సరాలు అండర్ గ్రౌండ్ మైన్ లో పనిచేస్తూ సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ పొందిన కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి భూగర్భంలో పనిచేస్తూ,ఉత్పత్తిని పెంచడానికి కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి సింగరేణిని దేశంలో అగ్రస్థానంలో నింపడానికి కృషి చేస్తున్నారు అని మేనేజ్మెంట్ కూడా కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని సంస్థను కాపాడడానికి అధికారులు కూడా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ప్రెసిడెంట్ కిషన్ రావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నేరిమట్ల మల్లేష్, ఏరియా సెక్రెటరీ మారేపల్లి సారయ్య,పిట్ సెక్రెటరీ బేర రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల అభివృద్దే మా లక్ష్యం.ఆడే గజేందర్

**బజార్ హత్నూర్ జనవరి 13 సూర్య మేజర్ న్యూస్**

బోథ్ నియోజకవర్గ గిరిజన గ్రామాల అభివృద్దే మా లక్ష్యమని,ఆడే గజెందర్ అన్నారు.శనివారం బజార్హత్నూర్ మండలంలోని గిరిజాయి గ్రామాన్ని సందర్శించి స్థానికులను సమస్యలు,అడిగి తెలుసుకున్నారు.ప్రధానంగా త్రాగు నీరు,రోడ్డు సౌకర్యం,పోడు భూముల్లో అటవీశాఖ అధికారులు బోరు బావులు తవ్వకుండ అడ్డుకుంటున్నారని, తెలుసుకొని వారి సమస్యల త్వరలోనే తీరుస్తానని హామీ ఇచ్చారు. బోథ్ నియోజక వర్గంలో ఉన్న అన్ని గిరిజన ప్రాంత సమస్యలను గూర్చి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత



పరిష్కారానికి కృషి చేస్తానని గిరిజాయి గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మహిళా నాయకురాలు ధనలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామాన్ పల్లి శేఖర్, రాజు, రమణ, నందు, శ్రీనివాస్,రాంసింగ్, మురళి గ్రామ పటేల్,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం. కాంగ్రెస్‌లో చేరిన ఆదివాసీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అర్క శేషారావు

**ఆదిలాబాద్ జనవరి 13 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం సందర్శకులు,అభిమానులు, కార్యకర్తలు, ప్రజల రాకతో సందడిగా మారింది. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీఅయోధ్య రామ మందిర ప్రతిష్ఠాపన నేపథ్యంలో శ్రీ గోపాలకృష్ణమఠంలో శ్రీమద్రామాయణంపై ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే శ్రీకృష్ణానంద ప్రవచనాల కార్యక్రమానికి రావాలని సుందర చైతన్య భక్తులు ఆయనకు ఆహ్వానం పలికారు. ఆహ్వాన పత్రికను కేఎస్ఆర్‌కు అందజేశారు.అలాగే బేల మండల బాధిత రైతులు సైతం శ్రీనివాసరెడ్డిని కలిసి తమ గోడు చెప్పుకున్నారు. బేల మండలం గుండా వెళ్లే టూ లైన్ బైపాస్ రోడ్డు నిర్మాణం పనులను ఆపే విధంగా చూడాలని, తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా సర్వేలు జరుగుతున్నాయని ఆయనకు విన్నవించారు. రోడ్డు నిర్మాణంలో తమ భూములు కోల్పోయే ప్రమాదముందని, ఆ భూములపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించి వారికి తానున్నాంటూ భరోసా కల్పించారు. అనంతరం పట్టణంలోని 8వ వార్డు కేఆర్‌కే కాలనీకి చెందిన ఆదివాసీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అర్క శేషారావ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు కంది శ్రీనివాసరెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, ఆదివాసీ డిస్ట్రిక్ సెల్ చైర్మెన్ షెడ్మకి ఆనందరావు, సీనియర్ నాయకులు బూర్ల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం




**కడెం,జనవరి 13,సూర్య మేజర్ న్యూస్**

సమాజంలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకం అని కడెం ఎస్సై కొసన రాజు అన్నారు. శనివారం సూర్య పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వుంటు నిరంతరం ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పాత్రికేయులు పనిచేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై భీమ్ రావ్, మరియు సిబ్బంది, హరిత రిసార్ట్ మేనేజర్ తిరుపతి, పాత్రికేయులు, రాజేశ్వర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డీటీఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**బోథ్ జనవరి 13, సూర్య మేజర్ న్యూస్**

బోథ్ పట్టణ అంబేద్కర్ కూడలిలో డెమో క్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఫ్) ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వృకోధర్ మాట్లాడుతూ విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను పరష్కరించాలని, విద్యారంగానికి ఇరవై శాతం నిధులు కేటాంచాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఖాళీలను డిఎస్సి ధ్వార నియమించాలని కోరారు. ఎఫ్ ఏల్ ఎన్ ను రద్దు చేయాలనీ, డిమాండ్ చేశారు. విద్యారంగ బలోపేతానికి తరగతిగదికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని కోరారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానమును అమలు చేయాలని అన్నారు,317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఉద్యోగులు పెన్షనర్లకు రావలసిన అన్ని రకాల బకాయిలు చెల్లించాలని కోరారు. కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి దిలీప్, కౌన్సెర్స్ ఎస్ సుధాకర్, సి ప్రేమ్ సింగ్, మురళి రాజేశ్వర్ రెడ్డి,గణపతి జిల్లా కౌసర్స్ శుద్దోదన్ కిషోర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టు వద్ద పర్యటకుల సందడి

**కడెం,జనవరి 13,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ఇవ్వడం అదే విదంగా రెండవ శనివారం సెలవు దినం కావడంతో కడెం ప్రాజెక్ట్ వద్ద పర్యాటకుల తాకిడి సంఖ్య పెరిగింది. ప్రాజెక్ట్ వద్దకి నిర్మల్ జిల్లా నుండే కాకుండా జగిత్యాల , మంచిర్యాల మరియు అదిలాబాద్ జిల్లా ల నుండి పర్యాటకులు కడెం ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. కడెం ప్రాజెక్టు వద్ద చిన్నారుల తో కుటుంబ సభ్యులు ఫోటోలు దిగితు సరదాగా గడిపారు. తదుపరి ప్రాజెక్ట్ లో బోటింగ్ చేస్తూ , పర్యాటకులు సందడి చేశారు. హరిత రిసార్ట్‌లో మధ్యాహ్న భోజనాలు చేసి, ప్రాజెక్ట్ పక్కన వున్న ప్రకృతి వనంలో సేదతిరారు. తదుపరి కవ్వల్ టైగర్ జోన్ వద్ద ఫోటోలు దిగి , కవ్వాల్ అడవుల్లో పర్యాటకులు సరదాగా గడిపారు.

# రోడ్డు ప్రమాదాలను నివారణనే ప్రధాన లక్ష్యం జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

- ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక కార్యచరణ అవలంబన.
- జిల్లా వ్యాప్తంగా మత్తుపదార్థాల నిర్మూలన, మహిళల భద్రత అంశాలపై చర్చ.
- పోలీసు అధికారులతో క్యాంపు కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ




**ఆదిలాబాద్, జనవరి 13, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి అవలంబించబోతున్నట్లు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. శనివారం స్థానిక ఎస్పీ క్యాంపు కార్యాలయంలో



జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అధ్యక్షతన జిల్లా పోలీసులు అధికారులు అందరికీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రధానంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి ప్రమాదాలకు గురికాకుండా తగు చర్యలను తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో గతంలో జరిగిన ఆర్థిక నేరాలు కనుగొనడంలో, తగ్గించడానికి సరైన పద్ధతిలో పరిశోధన నిర్వహించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని త్వరితగతిన నేరస్తులను పట్టుకునే విధంగా తమ కార్యచరణలను అవలంబించాలన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలని, ప్రధానంగా మారుమూల ప్రాంతాలలో గంజాయి పండిస్తే చర్యలు తప్పవని అవగాహనను కల్పిస్తూ గంజాయి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని వాటిని నిర్వహించే వారిని పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జరిగిన ప్రధాన శాంతి భద్రతలు, తదితర సమస్యలపై సిబ్బందితో చర్చించడం జరిగింది. పోలీసు వ్యవస్థ ఒక ఉన్నతమైన వ్యవస్థ అని పేర్కొంటూ పోలీస్ స్టేషన్లోకి వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి త్వరితగతిన పూర్తి చేసే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లో నందు పరిశుభ్రతను పాటిస్తూ ,5ఎస్, విధానాన్ని అవలంబించాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలను సందర్శిస్తూ ప్రజలను సైబర్ నేరాలు పట్ల అవగాహనను కల్పిస్తూ, సైబర్ నేరగాళ్లు అవలంబిస్తున్న నూతన విధానాలను ప్రజలకు తెలియజేస్తూ చైతన్యపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సిహెచ్ నాగేందర్, పోతారం శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్ జి, సిఐలు కే సత్యనారాయణ, అశోక్, ఐ సైదారావు, ప్రేమ్ కుమార్, భీమేష్, చంద్రశేఖర్, కోల నరేష్ కుమార్, జే కృష్ణమూర్తి,రామకృష్ణ,శ్రీనివాస్, ప్రణయ్ కుమార్, జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ ఎస్ఐలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిర సుక్క జయంతిని విజయవంతం చేయండి

**ఇంద్రవెల్లి జనవరి 13సూర్య మేజర్ న్యూస్ :**

ఫిబ్రవరి 26న నిర్వహించే హిరసుక్క జయంతి ఉత్సాహాల కు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మనోహర్ అన్నారు. శనివారం మండలంలోని కాంగనే ఫంక్షన్ హాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయిలో ప్రధాన్ సమాజ్ పెద్దలు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ మేరకు హిర సుక్క జయంతిని ఫిబ్రవరి 26న నిర్వహించుటకు ప్రధాన్ సమాజ్ పెద్దలు, మేధావులు కలసి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మెస్రం మనోహర్ మాట్లాడుతూ హిర సుక్క జయంతిని విజయవంతం చేయడానికి ఆదివాసీ సమాజ్ పెద్దలు, ప్రజలు, ఉద్యోగస్తులు, నాయకులు ప్రతి ఒక్కరు వచ్చి పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి గ్రామ పటేల్ జ్ఞానేశ్వర్, మాజీ ప్రధాన్ సంఘం జిల్లా అధ్యక్షులు అర్కా ఖమ్ము, దుర్వ నగేష్,ఉట్నూర్ డివిజన్ అధ్యక్షులు సోయం రాందాస్, ఇంద్రవెల్లి ప్రధాన్ సంఘ మండల అధ్యక్షులు గేడం భారత్,పెందూరుఅంకుష్ తదితరులు పాల్గొన్నారు.



## పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేత

**ఇంద్రవెల్లి జనవరి 13 మేజర్ న్యూస్ :** సంక్రాతి పండుగను పురస్కరించుకొని పోచంపల్లి మాతోట ప్రాజెక్టులో భాగంగా ఏకలవ్య ఫౌండేషన్ మా తోట రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో గెలుపొందిన మహిళలకు బహుమతులు





అందించడం జరిగిందని దిగంబర్ తెలిపారు. శనివారం మండలంలోని డోంగర్ గావ్ గ్రామంలో పోచంపల్లి మాతోట ప్రాజెక్ట్ లో ఏకలవ్య ఫౌండేషన్ మా తోట రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మా తోట ప్రాజెక్టులోని ఆరు ఆరు గ్రామాల నుండి సుమారు 36 మంది మహిళలు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు మొదటి రెండవ, మూడవ మరియు నాల్గవ, బహుమతులతో పాటు పోటీలకు పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ బాదు, బండు,మాడవి,సీతాబాయి,ఆశిస్ దేశ్ముఖ్ గారులే సంతోష్ , సోనులే సంతోష్ ఆత్రం భరత్, మాడవి తెలంగ్రావ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మేకల కాపరి పై కత్తితో దాడి

**గుడిహత్నూర్,జనవరి 13 మేజర్ సూర్య న్యూస్**



మండలంలోని కొల్హారి గ్రామ శివారులోని ఓ చేనులో బెదాడే శంకర్ (55)అనే వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడికి పాల్పడినట్టు ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బెదాడే శంకర్ శనివారం తన మేకల కోసం గ్రామ శివారులో ఉన్న ఓ చేనులో మేకల మేత కోసం వెళ్ళాడు. అక్కడే ఉన్న గుర్తు తెలియని వ్యక్తులు అతనిపై ఒక్కసారిగా ఆకస్మికంగా దాడికి దిగి తల మెడకు తీవ్రంగా గాయపరిచారు.శంకర్ ఒక్కసారిగా కేకలేయడంతో చుట్టుపక్కల ఉన్న చేను వాళ్ళు రావడంతో గుర్తు తెలియని దుండగులు అక్కడినుండి ఫరారయ్యారు.రక్తపు మడుగులో ఉన్న శంకర్‌ను గ్రామస్తులు వెంటనే ప్రైవేటు వాహనంలో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ పేర్కొన్నారు.

## నిర్మల్ జిల్లా ఎస్పీని కలిసిన నూతన ట్రాఫిక్ ఎస్ఐ

**నిర్మల్ జనవరి 13, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిలను జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం నూతన పదవి బాధ్యతలు చేపట్టిన ట్రాఫిక్ ఎస్ఐ సాయి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించాలనిఆమె సూచించారు.




## విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలి'

**నిర్మల్ జనవరి 13 సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ పట్టణంలోని పోలీస్ కార్యాలయంలో తనిఖీలలో పట్టుబడిన వాహనదారులతో శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ లు సాయి కృష్ణ, రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న చలనాలను చెల్లించాలని ఆయన వాహనదారులకు తెలిపారు.

## విద్యుత్ తీగలు తగిలి గేదె మృతి

**సోన్, జనవరి 13 సూర్య మేజర్ న్యూస్:** మేతకు వెళ్లిన గేదెలు కరెంట్ షాక్‌కు గురై ఒక గేదె మరణించిన సంఘటన శనివారం సోన్ మండలంలోని మాదాపూర్ గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే మాదాపూర్ గ్రామానికి చెందిన సంత సందీప్ రెడ్డి అనే రైతు యొక్క గేదెలు మేతకు వెళ్లడంతో, గ్రామ శివారులో గల విద్యుత్ స్తంభం యొక్క తీగలు తెగి పడటంతో అటువైపు వెళ్లిన గేదె విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు విడిచిందని రైతు తెలిపారు. చనిపోయిన గేదె విలువ సుమారు 80 వేల వరకు ఉంటుందని, నష్ట పోయినట్టు బాధిత రైతు సందీప్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం రైతును ఆదుకోవాలని కోరారు. సమాచారం తెలుసుకున్న విద్యుత్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తీసుకొనడం జరిగింది. ఏఈ శ్రీనివాస్ సంఘటన వివరాలను పై అధికారులకు తెలియజేస్తామని రైతు సందీప్ రెడ్డికి భరోసా ఇచ్చారు. సందీప్ రెడ్డి తనకు ప్రభుత్వం సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.




## కర్పూర మకరజ్యోతి దర్శనానికి ముస్తాబైన కడ్తాల్ అయ్యప్ప ఆలయం

**సోన్, జనవరి 13 సూర్యా మేజర్ న్యూస్:**



మండలంలోని కడ్తాల్ గ్రామంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయం కర్పూర మకరజ్యోతి దర్శనానికి ముస్తాబైంది. ఉమ్మడి జిల్లా పరిధిలోనే మొదటి అయ్యప్ప ఆలయమైన ఇక్కడ సుప్రసిద్ధ శబరిమలై ఆలయం తరహాలోనే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ గురుస్వామి నర్సారెడ్డి శనివారం తెలిపారు. ఈ క్రమంలోనే ఆదివారం సంక్రాంతి వేడుకలుంటాయని, ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం విశేషాలంకరణ చేపట్టనున్నట్లు వివరించారు. స్వామివారి ఆభరణాలు, ఉత్సవ విగ్రహాన్ని రథంలో ప్రతిష్ఠించి గ్రామ వీధుల్లో ఊరేగించనున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం శబరిమలలో మకరజ్యోతి దర్శన సమయంలోనే ఇక్కడ కర్పూర మకర జ్యోతి దర్శనం ఉంటుందన్నారు. రాత్రి మహా పడిపూజ నిర్వహిస్తామని, అయ్యప్ప మాలధారులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఖానాపూర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ 20 24 సీజన్ 2 ప్రారంభం

## - పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వెడమ బొజ్జు

**ఖానాపూర్ జనవరి 13 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం ఉదయం ఖానాపూర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ 20 24 సీజన్ 2 క్రికెట్ పోటీలను ఖానాపూర్ ఎమ్మెల్యే వేడమ బొజ్జు ప్రారంభించారు.






ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బొజ్జుతోపాటు డీసిసి అధ్యక్షులు శ్రీహరిరావు, టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ సహా పలువురు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. ఈ పోటీలకు ప్రధాన స్పాన్సర్‌గా ఎన్నారై పరికిపండ్ల ప్రశాంత్ వ్యవహరిస్తున్నారు. నిర్వాహకులు రాపెల్లి రాజు యాదవ్, చిరుత యూత్ బృందం పోటీల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ పోటీలలో 12 జట్లు పాల్గొన్నాయి.ఈ పోటీలు ఏడు రోజులు పాటు కొనసాగనున్నట్లు నిర్వాహకులు రాపెల్లి రాజు తెలిపారు.

# మహిళలకు ముగ్గుల పోటీ

**ఖానాపూర్ జనవరి 13 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఐదవ వార్డు ఇంద్ర నగర్ లో మహిళలకు ముగ్గుల పోటీ



నిర్వహించారు. అయోధ్యలో బలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా శనివారం రోజు ముగ్గుల పోటీ నిర్వహించినట్లు నిర్వాహకులు కాశావేణి ప్రణయ్ తెలిపినారు. సీతారాముల విగ్రహ ప్రాణ ప్రతిష్ట రోజు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. రాములవారి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంను అందరు వీక్షించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# డిసిసి అధ్యక్షుడిని కలిసిన దేవరకోట ఆలయ కమిటీ



**నిర్మల్ జనవరి 13, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు నివాసంలో వారిని శనివారం దేవరకోట ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆయనకు ఆలయ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్లు శ్రీనివాస్ రఫీ తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణోత్సవం

**పెంబి,జనవరి 13, సూర్య మేజర్ న్యూస్:**



పెంబి మండల కేంద్రంలోని హరి హర దేవాలయంలో గోదాదేవి రంగనాతుల కల్యాణ మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ శైవ క్షేత్ర వనితాశక్తి ఆధ్వర్యంలో ఒడి బియ్యంను గోదా దేవి రంగనాథులకు సమర్పించారు. ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి గోదా దేవి రంగనాతుల కళ్యాణ మహోత్సవంను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు మహా అన్నదానం కార్యక్రమంను నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సల్ల రమేశ్వర్ రెడ్డి, ఆమెడ శంకర్, పర్వతాల లక్ష్మీనారాయణ, గన్నారపు సురేష్, పుప్పాల నర్సయ్య, రాజలింగు, సుతారి మహేందర్, మోహన్, బచ్చు మనోహర్ ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## 108 వాహనంలో మహిళా ప్రసవం

**కుబీర్,జనవరి 13,సూర్య మేజర్ న్యూస్**



కుబీర్ మండలం చేత గ్రామానికి చెందిన కమలాతాయి అనే మహిళ శనివారం పురిటి నొప్పులతో బాధపడింది. కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి సంప్రదించగానే వారు ఆసుపత్రికి తీసుకువెళ్లే సమయంలో పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి.మహిళ అంబులెన్స్ లోనే ప్రసవించే అవకాశాలు ఉండడంతో ఈఎంటి పూజారి లక్ష్మణ్,వెంటనే 108 వాహనంలో ఉన్న గ్రామ ఆశా వర్కర్ సహాయంతో అంబులెన్స్ లోనే ప్రసవం చేశారు. మహిళా ఆడబిడ్డకు జన్మనిచ్చిందని,అదేవిధంగా తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వారు తెలిపారు.

# షిరిడి ఆసుపత్రిలో బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారి సాయి భోజన్

**బెల్లంపల్లి జనవరి 13 సూర్య మేజర్ న్యూస్**

షిరిడి గర్భిణులకు, బాలింతలకు, రోగులకు అన్నదానంతరలివెళ్లిన బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు, సభ్యులు బెల్లంపల్లి షిరిడిలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆసుపత్రిలో శనివారం



మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

**అన్నదాన సేవ బెల్లంపల్లి టు షిరిడి**

బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం బెల్లంపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గర్భిణీలకు, బాలింతలకు, రోగులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని బెల్లంపల్లి నుంచి షిరిడిలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆసుపత్రికి విస్తరించారు. ఇందులో భాగంగానే అక్కడి ప్రసూతి కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, రోగులకు సాయి భోజన్ అందజేశారు.

**ఆకలితో ఉన్న వారిని ఆదరిద్దాం**

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు దుర్గం మారుతి, కనుకుంట్ల రాజశేఖర్ రౌతు తిరుపతి, తడిగొప్పుల రాహుల్ రౌతు వెంకటేష్ సంజీవ్ సేవకులు, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, మీడియా సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక

**నిర్మల్ జనవరి 13, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అతిథి అధ్యాపకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా నార్వాడే వెంకట్రావు, ఉపాధ్యక్షులుగా సాయినాథ్, కోశాధికారిగా సిలారి ముత్యం, ప్రధాన కార్యదర్శిగా ఎస్. రాజు, మహిళా ప్రధాన కార్యదర్శిగా సాయి ప్రియ, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా షేక్ పర్వీజ్ లు ఎన్నికయ్యారు.

# అప్పుల బాధతో యువ రైతు ఆత్మ హత్య

**పెంబి, జనవరి 13, సూర్య మేజర్ న్యూస్:**

అప్పుల బాధతో ఓ యువ రైతు గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్న ఘటన



ఖానాపూర్ మండలంలోని చందు నాయక్ తండా (రాజురా) లో జరిగింది. పెంబి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఖానాపూర్ మండలంలోని చందు నాయక్ తండా గ్రామానికి చెందిన గుగ్లావత్ శ్రీకాంత్(24) అనే యువ రైతు తన ఎకరంన్నర చేనులో పత్తి పంటను వేయగా ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా సమీప ఒర్రె ప్రవాహం మృతుడి చేనులో నుండి వెళ్లి పంట కొట్టుకొని పోయిందని ఆ కారణం తన అక్క చెల్లెళ్ల వివాహాలకు చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక గత రెండు నెలలుగా మధ్యానికి బానిస అయినట్లు పేర్కొన్నారు. అయితే మృతుడు శనివారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మ చేసుకోగా మృతుడిని ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చనిపోయినట్టు తెలిపారు. అయితే గతంలోనే మృతుడి తల్లి తండ్రులు మరణించారు.మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెంబి ఎస్సై రజినీకాంత్ తెలిపారు.

# గ్రామ శివారులో చిరుత సంచారం,భయాందోళనలో గ్రామస్తులు

**భైంసా,జనవరి 13,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని తిమ్మాపూర్ గ్రామ శివారులోని పంటచేనులలో చిరుత పులి సంచారం కలకలం రేపుతుంది.తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బోర్రోల్ల గోపి తన పంట చేను వద్ద అనుమానాస్పదంగా మృతి చెందిన జింకను పరిశీలించి వెంటనే గ్రామస్తులకు సమాచారాన్ని తెలియజేశారు. గ్రామస్తులు అటవీ అధికారులకు సమాచారం అందించగా జింక మృతదేహాన్ని పరిశీలించి చిరుత పులి దాడిగా వారు నిర్ధారించారు.ఈ సందర్భంగా అటవీ అధికారులు మాట్లాడుతూ రాత్రి వేళలో రైతులు ఎవరు కూడా చేనులోనికి ఒంటరిగా వెళ్లకూడదని అన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**ముధోల్, జనవరి13,సూర్య మేజర్ న్యూస్**

క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని బీజేపీ ముధోల్ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, మండల ఇంచార్జ్ తాటివార్ రమేష్ అన్నారు. శనివారం ముధోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత క్రీడలతో పాటు చదువుల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, సప్పటోళ్ల పోతన్న, అగ్గోళ్ల యోగి, రాంకి తదితరులు ఉన్నారు.

## టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

**ముధోల్, జనవరి 13 ,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్,డైరీ ను శనివారం ముధోల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ రావు పటేల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం సుగుణ, జిల్లా నాయకులు కనక వెంకటేశ్వర రావు, జ్ఞనేశ్వర్, పంకజ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ క్రికెట్ మైదానంలో క్రికెట్ మ్యాచ్ ప్రారంభం

**ముధోల్, జనవరి13,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలంలోని విట్టోలి తాండ గ్రామంలోని శ్రీ సంత్ సేవాలాల్ క్రికెట్ మైదానంలో శనివారం శ్రీశ్రీశ్రీ శివలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ను విట్టోలి గ్రామ సర్పంచ్ సత్తయ్య ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా జనార్దన్ టీచర్, పాండు టీచర్, పవన్ బాబు, రాథోడ్ శేష రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్తయ్య మాట్లాడుతూ క్రికెట్ ఆటల వలన మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. క్రికెట్ ఆడటానికి ఆసక్తి గల టీం వారు 8688841838, 8143224100 మొబైల్ నంబర్ లకు సంప్రదించగలరని నిర్వాహకులు జాధవ్ అవినాష్, జాధవ్ సాయినాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విట్టోలి, విట్టోలి తాండా, రాజు తాండ ప్రజలు పాల్గొన్నారు.

# గడపగడపకు రాములోరి అక్షింతలు

**ముధోల్, జనవరి13,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలోని ప్రజలకు అయోధ్య శ్రీరాముల అక్షింతలు గడపగడపకు ముధోల్ రామభక్తులు అందిస్తున్నారు. జనవరి 22 నాడు జరిగే రామ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో పండుగలా నిర్వహించాలని కోరారు. ప్రతి ఒక్కరు హారతులతో స్వాగతం పలికి అక్షింతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంజీవ్, భాస్కరోళ్ల లవణ్, జెబాజి పోతన్న, సాయికిరణ్, సాయినాథ్, సాయి, భీమేష్, రవి, శైలేష్, శ్రీనివాస్, అశోక్, రాములు, గంగాధర్, అంజు, పోతన్న, నాగేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న భైంసా పట్టణ సిఐ ఎల్.శ్రీను

**భైంసా,జనవరి 13,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణ సిఐ ఎల్.శ్రీనును బదిలీ చేస్తూ మల్టీ జోన్ ఐజిపి కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ మేరకు ఆయన ఐజిపి కార్యాలయంలో రిపోర్టు చేయాలని పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఆయన స్థానంలో జగిత్యాల డిసిఆర్బి లో పనిచేస్తున్న డి.రాజారెడ్డికి భైంసా పట్టణ సిఐ బాధ్యతలను అప్పగిస్తున్నట్లు శనివారం ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఏబీవీపీ తెలంగాణ లా స్టూడెంట్స్ ఫోరం కన్వీనర్ కొండ సాయి ప్రసాద్ గౌడ్ కు ఘనంగా సన్మానం

**భైంసా,జనవరి 13,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణానికి చెందిన కొండ సాయిప్రసాద్ గౌడ్ ఇటీవల ఏబీవీపీ తెలంగాణ లా స్టూడెంట్స్ ఫోరం కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా భైంసా గౌడ సంఘం తరుపున ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కొండ సాయి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ తాను 2018లో ఏబీవీపీ లో చేరి కాలేజ్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి బాధ్యతలను క్రమశిక్షణతో,నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేయడం ద్వారా తనను ఏబీవీపీ తెలంగాణ లాస్ట్ స్టూడెంట్స్ ఫోరం కన్వీనర్ గా నియమించారని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు డాక్టర్ ముప్పం రామకృష్ణ గౌడ్,తెలంగాణ గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.శ్రీనివాస్ గౌడ్,టీజీఎస్ కార్యదర్శి సత్యనారాయణ గౌడ్,గౌడ సంఘం సభ్యులు నారాయణ గౌడ్,అల్లకొండ నరేష్ గౌడ్,రాజ్ కుమార్ గౌడ్,శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

# అట్ట హాసంగా ముగిసిన నాతరీ స్వామి క్రికెట్ టోర్నమెంట్ -యువత క్రీడల్లో రాణించాలి నాతరీ స్వామి

**బెల్లంపల్లి జనవరి 13 సూర్య మేజర్ న్యూస్.**

బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి పట్టణం ఏ ఎం సి గ్రౌండ్ నందు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి ప్రారంభించిన బెల్లంపల్లి నియోజక వర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 7 వ తారీఖు రోజున ప్రారంభమై శనివారం పూర్తి కావడం జరిగింది. ఈ టోర్నమెంట్లో 24 టీంలు పాల్గొని క్రీడాకారులు వారి వారి ఆటను ప్రదర్శించారు శనివారం ఫైనల్ మ్యాచ్ ఫ్రెండ్స్ లెవెన్ , మార్నింగ్ వాకర్స్ ఆడగా ఫ్రెండ్స్ లెవెన్ విజయం సాధించగా విజయం సాధించిన టీంని



అభినందించిన నాతరి స్వామి , విన్నర్ కి 44,444/- , రన్నర్ కి 22,222)- రూపాయల నగదు బహుమతులు అందించడం జరిగింది, ఇంకా యువకులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి మంచి క్రీడాకారులు రావాలని అన్నారు. ఇక్కడ టోర్నమెంట్ ఆడిన ప్రతి ఒక్క క్రీడాకారుడికి ధన్యవాదాలు తెలుపుతూ ముందు ముందు కూడా మీకు మా సహాయ



సహకారాలు అందిస్తామని తెలపడం జరిగింది, అదేవిధంగా ఈ టోర్నమెంట్ విజయవంతం చేయడం కోసం కృషి చేసిన మహమ్మద్ ఇమ్రాన్, మంద కిషన్, అంతడుపుల కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్,మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో నియోజకవర్గ స్థాయిలో గత వారం రోజుల నుండి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నాథరి స్వామికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం బెల్లంపల్లి నియోజకవర్గ యువతకు చాలా సంతోషదాయకమని కొనియాడారు, అదేవిధంగా ఇంకా నాయకులు ముందుకు వచ్చి యువతకు ప్రోత్సహించాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నూరు సమ్మయ్య మరియు టీం సభ్యులందరూ ఇంత పెద్ద స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి విజయవంతంగా సక్సెస్ చేసినందుకుగాను నాతరి స్వామి' ని గజమాల,శాలువతో సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తొంగల మల్లేష్, బెల్లంపల్లి నియోజకవర్గం అధికార ప్రతినిధి బత్తుల రవి , నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎనగందుల వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి జాడి మహేష్ , ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ థామస్ , మండల అధ్యక్షుడు కృష్ణ పెళ్లి రాజలింగు, గోగ్గల శేఖర్, మరియు కాంగ్రెస్ నాయకులు పెర్కపల్లి ఉపసర్పంచ్ బొలిశెట్టి సుధాకర్ , ఓబీసీ జిల్లా కో చైర్మన్ బండి లక్ష్మణ్ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాలు యాదవ్ , బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కనుకుంట్ల రాజేష్, నాయకులు దుర్గం గోపాల్ , ముత్తే భూమయ్య, దూడ మహేష్, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఖలీల్. యువజన కాంగ్రెస్ నాయకులు, అచ్చ శివ, ఆసం అఖిల్, సమత్, విజయ్, అరుణ్, తాజ్ బాబా సేవ సమితి అధ్యక్షులు ఉస్మాన్ పాషా, సమ్మిరెడ్డి మూర్తి, వెంకటస్వామి, శ్రీనివాస్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పతంగుల' సంబురం.. కావొద్దు విషాదం - నిషేధిత చైనా మాంజాతో పొంచి ఉన్న ముప్పు - విచ్చలవిడిగా చైనా మాంజాల విక్రయాలు గాలిపటాలు ఎగరేయడంలో జాగ్రత్తలు తప్పనిసరి

**ఆదిలాబాద్ జనవరి 13 సూర్య మేజర్ న్యూస్**

సంక్రాంతి సెలవులు రావడంతో గాలిపటాల సందడి మొదలైంది. ఎక్కడ చూసినా రంగురంగుల పతంగులు కనువిందు చేస్తు న్నాయి. పిల్లలంతా ఒకచోట చేరి వాటిని ఎగురువేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. కానీ, పతంగులను ఎగురవేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోక పోతే ప్రమాదం పొంచి ఉంది. వినోదం కాస్తా విషాదంగా మారే అవ కాశం ఉంది. విద్యుత్ తీగలకు చిక్కుకున్న గాలిపటాలను తీయ డానికి



ప్రయత్నించి పలువురు మృతిచెందిన ఘటనలు గతంలో చోటుచేసు కున్నాయి. పతంగులను ఎగురవేస్తూ భవనా లపైనుంచి కిందపడి ప్రాణాలు పోగొట్టుకున్న వారూ ఉన్నారు. అందుకే పిల్లలు పతంగులను ఎగురువేసే సమయంలో పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి అవసరం.